'విచ్ఛిన్న కులచర్యలను ప్రతిఘటించి, కమ్యూనిస్టు ఐక్యతను కాపాడండి'

చైనా నాయకులు ప్రతిపాదిస్తున్న "చీలిక అనివార్యం" అన్న సిద్ధాంతంలోని ఆంతర్యం వివరిస్తూ సోవియట్ కమ్యూనిస్టు పత్రిక 'పార్టీలైఫ్' వ్యాసం

సోదర పార్టీలన్నీ సమావేశమయి సంయుక్తంగా రూపొందించిన అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతా సూత్రాలను కాలరాస్తూ కమ్యూనిస్టు వుద్యమ చరిత్రలో ఎన్నడూ కనివినీ ఎరుగనంత నిస్సత్తువగానూ, పద్ధతులతోనూ, వారు విచ్ఛిన్న కార్యక్రమానికి పూనుకొన్నారు. కమ్యూనిస్టు వుద్యమ ఐక్యతను విచ్ఛిన్న పరిచేటందుకు చేసేదర్యలు చేసేనీ సహించలేదని మిగిలిన పార్టీలతోకలిసి చైనా కమ్యూనిస్టుపార్టీ స్వీకరించిన వైఖరులను వారు త్రోసిపుచ్చారు.

విచ్ఛిన్న కార్యక్రమాలు

ప్రతిటీ క్రమాను గతంగానే సాగుతుంది. విప్లవకర క్రామిక వర్గోద్యమాన్ని విచ్ఛిన్న పరచి, చీలికలు తెస్తున్నవారి కార్యక్రమాలకు కూడా క్రమాను గతి వుండనే వుంది.

చీలికలుతెచ్చి, విచ్ఛిన్న పరిచే చిత్రమైన "తర్కా"న్ని మార్క్సు, ఏంగిల్సులు నిర్దిష్టపరచి చేశారు. క్రామిక వర్గ క్రమశిక్షణను వ్యతిరేకిస్తూ, అంతర్జాతీయ క్రామిక వర్గోద్యమంలో చీలికలను, అరాజకాన్ని, పెట్టి బూర్జువా విప్లవవాది తనాన్ని ప్రతిష్ఠించేవారి "విప్లవవాద" వాగాడంబరాన్ని చీల్చి చెండాడారు.

బకునిన్ అనుయాయులైన విచ్ఛిన్నకులు మొదటి ఇంటర్నేషనల్‌కు బోటిగా రహస్య సోషలిస్టు - డెమాక్రటిక్ మైత్రి సంఘాన్ని స్థాపించడంలో వున్న అసలు వుద్దేశాన్ని వెల్లడిస్తూ మార్క్సు - ఏంగిల్సులు ఇలా వ్రాశారు:

"మనం పరిశీలిస్తున్న ఈసంఘం ప్రస్తుతం వున్న ప్రతిత్వాలమీద దెబ్బతీయడంలేదు, అతీతీవ్రవాదాలకవాదం ముసుగుధరించిన తనసంఘం తన పిడివాదాన్ని, నాయకత్వాన్ని అంగీకరించని విరాకరించిన విప్లవకారులమీద దెబ్బతీస్తూంది. ఇది క్రామిక వర్గ అంతర్జాతీయ నిర్మాణంలోకి తోసుకు వస్తూంది. నాయకత్వాన్ని చేతబట్టుకోవ ప్రయత్నిస్తూంది. అది సాధ్యం కాకపోతే దానిని విచ్ఛిన్నం చేయ బూనుకుంటూంది. మన లీగ్ (కమ్యూనిస్టు లీగ్) యొక్క మహదాశయాలనూ, విస్తృత కార్యక్రమాన్నీ తోసేసి, దాని స్థానే ఒంటెత్తు కార్యవిధానాన్నీ, రహస్య భావాల్ని స్థాపించ దానికై మొండితనంగా ప్రయత్నిస్తూంది. బహిరంగంగానే పనిచేస్తున్న ఇంటర్నేషనల్ కాలంలో తమ చిన్నచిన్న రహస్య మతాలను ప్రవేశపెడుతున్నారు. అవన్నీ ఒకే ఆదేశాన్ని పాటిస్తాయి. అదివరకే నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం ఇంటర్నేషనల్ కాలపై తరుచుగా పెత్తనం పట్టుకోగలుగుతున్నారు. తమ ఆదేశాలను పాటించనివారిని పత్రికలలో బాహాటంగా నిందిస్తారు. మనలో యుద్ధాన్నాలను రగులుస్తున్నామని వారే బహిరంగంగా బొస్కుకొంటున్నారు. తమ ఆశయ సాధనకైనా రేపనికైనా, ఎంత ద్రోహానికైనా ఒడబడుతున్నారు. అబద్ధాలు, అవనిందలు, వెదిరింపులు, దొంగదెబ్బలు - ఇవన్నీ వారి ఆయుధాలు."

మార్క్సు - ఏంగిల్సులు - కలెక్టెడ్‌వర్క్సు. రష్యన్ ముద్రణ సంపుటం 18 పుట - 329]

ఈ నాటి విచ్ఛిన్నకులు కూడా ఆ ఎత్తుగడలనే అనుసరిస్తున్నారు పెకింగ్ పెద్దలు ఇంకా సామ్రాజ్యవాదాన్ని బండిస్తున్నామనీ వారు ముఖ్యంగా దెబ్బతీస్తున్నది నిజమైన విప్లవ వాదులమీదా, లెనినిస్టుల మీదా, కమ్యూనిస్టు పార్టీల మీదా నని నిజఘటనలు వ్యక్తం చేస్తున్నాయి.

చైనా నాయకులు తమ కార్యవిధానాలలో విచ్ఛిన్నకారులు తెచ్చే హమాలు వాదనలనే తెస్తున్నారు 1960 నాటి మాస్కో సమావేశంలోనూ సోదర కమ్యూనిస్టు పార్టీల కార్య నిర్వాహక సంస్థలతో సాగించిన వుత్తర ప్రత్యుత్తరాలలోనూ వారు వదిలిపెట్టిన ప్రచార సాహిత్యంలోనూ వారు తమ ప్రత్యేకమయిన లెనినిస్టు వ్యతిరేక వీక్షాన్ని అన్ని కమ్యూనిస్టుపార్టీల మీదా రుద్దడానికి ప్రయత్నించారు. ప్రచండ కమ్యూనిస్టు వుద్యమాన్ని తమ 'సిద్ధాంత నాయకత్వం" క్రిందకు తెచ్చుకోవడానికై ప్రయత్నిస్తున్నారు.

అయినా సోదర పార్టీలు మార్క్సిజం - లెనినిజం మూల భావాలనే అనుసరిస్తున్నాయి. దానితో చైనా పార్టీ నాయకులు పథకం మార్చారు. అంతకంత కెక్కువగా అవనిందలు ప్రచారం చేయడం, అవిసీతి పద్ధతులు చేపట్టడం బెదిరింపులతో లొంగదీయ(ప్రయత్నించడం ప్రారంభించారు ఆవిధంగా ఇతర దేశాల కమ్యూనిస్టులలో కొందరినైనా తమ పలుకు బడిలోకి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

వారు సాగిస్తున్న దుందుడుకు, జాతీయతావాద విధానాలనూ, చీలికలు తెచ్చే కార్యక్రమాలనూ నిర్మొగమాటంగా ఖండించిన అనేక

ఈనాడు విప్లవ శక్తుల ఐక్యతను అభిమాని చేవారంతా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం యొక్క సిద్ధాంత రాజకీయ విధానాల ప్రాతిపదికలను ఎదిరించడాన్నీ, కమ్యూనిస్టుపార్టీ లన్నింటిమధ్య ఐక్యతకు మూలంగా వుంటున్న లెనినిను నిర్మాణ సూత్రాలను విచ్ఛిన్నపరచడానికై ప్రయత్నించడాన్నీ చూసి ఆందోళన పడుతున్నారు.

మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీల నాయకులను నిందించ పూనుకొన్నారు, ముఖ్యంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీమీదనూ తోరే, బోగ్లియాటీలమీదనూ, అమెరికను, ఇండియన్ కమ్యూనిస్టుపార్టీల నాయకులమీదనూ, కమ్యూనిస్టు వుద్యమంలోని ప్రముఖ వ్యక్తులమీదనూ దాడిప్రారంభించారు. అయితే ఇది కూడా విఫలం అయింది.

చీలికలకు ప్రోత్సాహం

గత సంవత్సరం ఉత్తరార్ధ భాగంలో మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలలో అత్యధిక భాగం గట్టిగా వ్యతిరేకించేవరికి చైనా పార్టీ నాయకులు కొత్తఎత్తుగడలు ప్రారంభించారు కొన్నిపార్టీలలోనూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలోనూ బహిరంగంగా చీలికలను ప్రోత్సహించడానికు తగ్గువరచ పూనుకున్నారు. వారి లెనినిస్టు వ్యతిరేక వంతాను గట్టిగా విమర్శించిన పార్టీల కార్యకర్తలలో గందరగోళం సృష్టించడానికై అనేకఎత్తులకు, మాయోపాయాలకు పూనుకొన్నారు. వట్టి అవిశ్రాంత మనస్కులకూ, తమ పార్టీలలో క్రమశిక్షణకు లోబడని వారికీ, వట్టి దుందుడుకు ధోరణులను అనుసరించే వారికీ ఈ సిద్ధాంతాలను బాగా తలకెక్కించారు. మొదట ఒక్కరొక్కర్నీ గానూ, తర్వాత గ్రూపులు గ్రూపులుగానూ వారి ప్రచారానికి లోనుచేసుకున్నారు.

కమ్యూనిస్టు పార్టీ లున్నచోట వాని ప్రక్కప్రక్కలనే అవకాశం వున్న చోట్లనల్లా చైనా పార్టీ నాయకత్వం తమ ప్రయోజనాల పాదనక్షత్రంగా చీలికలను సమర్థించి, గ్రూపులను ఏర్పరుస్తూంది. పెకింగ్ నాయకులు, వారిని "విజయమైన విప్లవకారులు"నీ, 'సవలయిన మార్క్సిస్టులెనినిస్టు" లనీ బ్రహ్మాండంగా పిలుస్తున్నారు. ఒక రాజకీయ కార్యక్రమంతో. విచ్ఛిన్నకారి క్రమశిక్షణతో యింటికి తాకట్టునుండి విడిపించి అతనిని తమలో చేర్చుకొన్నారు.

పెరూ పార్టీ పత్రిక కార్యాలయంపై సాయుధ దాడి

పెరూలో సొయారు మోరా నాయకత్వాన గల ముఠా 1964 జనవరిలో పెరూ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ఉనిదాద్" కార్యాలయంపై సాయుధ దాడి జరిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అర్నాల్డో అనిబల్ తామంటూ వెదిరించారు. 1963 సెప్టెంబరులో బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విమర్శించడానికి విచ్ఛిన్నకులలోని

ఇటీవలి కొన్నేళ్లుగా ఈ విచ్ఛిన్నకర ముఠాలు సాగిస్తున్న కార్యకలాపాలు చూసి సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకులు పండుగ జేసుకొంటున్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని, సోవియట్ యూనియన్‌ను తూలనాడుతూ విచ్ఛిన్నకులు జారీ చేస్తున్న మానిఫెస్టోలు", ప్రకటనలు"ను సామ్రాజ్యవాద పత్రికలు మహా సంబరపడుతూ ప్రచురిస్తున్నవి. చికరకు కమ్యూనిస్టు పార్టీలను అజ్ఞాత వాసంలోకి నెట్టిన దేశాలలో, మార్క్సిస్టు - లెనినిస్టు సాహిత్యం దట్ట విడ్డరుగా ప్రకటి దబడిన దేశాలలో విప్లవ విధానాన్ని తిరస్కరించిన అనుయాయులు కొందరు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటాన్ని తీవ్రతరం చేసే విషయమై ఆలోచించడానికి సమావేశమయ్యారు పేరుకే "ఎడమవైపు" "విప్లవకరమైన" పార్టీ నొక దానిని స్థాపించారు ఇప్పటికప్పుడే ఇండియాలో అనేక రాష్ట్రాలలో అతవాదం ఒంటెత్తు పోకడదారు లందరిని ఐక్యం చేసే కేంద్రాలు గ్రూపులు ఏర్పరిచి, బాహాటంగా పని చేస్తున్నాయి

1964 ఏప్రిల్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమావేశం ఈ విచ్ఛిన్నకర తర్కల స్వభావాన్ని సర్వతోముఖాన్ని అంచనా వేసింది. ఇక్కడూరోని అతివాద ఒంటెత్తుపోకడ వాదుల ముఠా పాగిస్తున్న తర్కలను ఏదో ఒక విధి పరిణామంగా కాక, కాకతాళీయ పరిణామం గాకాక చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రచండ వ్యాప్తంగా సాగిస్తున్న ఎత్తులో ఒక భాగంగా, ప్రసంగలోని కమ్యూనిస్టు పార్టీలలో సాధ్యమైనంత

మానవుని శరీరం: మారుతున్న శాస్త్రం

"గ్రుండె కొట్టుకొనడాన్ని గురించి చిరకాలంగా మనకున్న భావాలను మార్చుకోవాలి" అని ఫ్రాంక్‌ఫర్ట్ వైద్యశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్, వెన్‌జర్ ఈ మధ్యను ఒక విపుణుల సమావేశంలో ప్రకటించారు, ఈ మధ్యను జరిపిన పరిశోధనల ఫలితంగా. గుండె మందంగా కొట్టుకొనినప్పుడు (డయాస్టోలీ) గుండె కండరాలలో కొంత పెన్సను వుంటుందని తెలియవచ్చిందన్నాడు గుండె కొట్టుకొన్న ప్రతిదపా లోపలి రక్తం పూర్తిగా బయటికి వస్తుందని, గుండెలోపలి గదులు వెడల్పుఅయినప్పుడే ప్రసారంలో వున్న రక్తం దానిలోపలికి వెళ్ళి గుండె పనిజేస్తుందనే అభిప్రాయం ఇంతవరకు వుండేది. కాని ఇన్నటి పరిశోధనలను బట్టి ఇది నిజం కాదని తేలింది. గుండెకొట్టుకున్న ప్రతిదపా గుండెలోపల కొంతరక్తం మిగిలి వుంటుంది. అంతేకాదు, రక్తపు పోటులోని నిరంతర అభివృద్ధివల్ల గుండె ఆకారం పెరగవలసిన అవసరం లేదని కూడా కనుగొన్నారు. ఇలా కొత్తగా తెలియవచ్చిన ఈ అంశాలు ఆరంభదశలో సిద్ధాంత సంబంధమైనవిగా కనిపించవచ్చు, కాని కొన్నిరకాల గుండెజబ్బులు. వాని చికిత్సా విధానంలో ఇది ఆదరణ రీత్యా అతనికి సహాయకారి కాగలదు.

శరీరానికి సీలీనియం అవశ్యకత

సీలీనియం అనే రసాయనిక పదార్థాన్ని 1817 లో స్వీడిష్ రసాయనిక శాస్త్రజ్ఞుడు బెర్జీలియస్ కనుగొన్నాడు. పెక్కాండలో మాత్రమే "సీలీనియం పెల్లు" లేదా "ఫొటో ఎలక్ట్రిక్ పెల్లు" అనే పేరుతో దీనిని వినియోగించేవారు. మానవ శరీరంలో కూడా ఈ పదార్థం కలదని ఈ మధ్యను తెలుసుకున్నారు. మానవుని ఆరోగ్యానికి స్వల్పంగా సైనా సీలీనియం అవసరమని ధృవపరచారు, కీవ్‌లోని పాడి పరిశ్రమ పరిశోధక సంస్థ దీనిని ఒయటపెట్టింది.

పాలపిండితో తయారైన పదార్థాలలో సెలీనియం అందరూ అంగీకరించారు. (యు, ఎ, యన్.)

ఇటాలోని చైనా అనుకూలుడు కొందరు పోటీపార్టీని స్థాపించాలని ప్రయత్నించారు ఆ విచ్ఛిన్నకులను చూసీ చూడనట్టు వదిలివేస్తే తాము బాతిస్టు ప్రతిత్వాన్ని బలపర్చగలమని చైనానాయకులు భేరం సాగించారు.

పెకింగ్ విచ్ఛిన్నకులు సాగిస్తున్న విద్రోహదర్యల ఫలితంగా అనేక కమ్యూనిస్టు పార్టీలు అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది విపవ కారిక వరాన్ని, జాతీయ విమోచనోద్యమాలను ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి కాక మరొకందుకు ఆ పార్టీలు తమ శక్తియుక్తులను వినియోగించవలసి వస్తున్నది.

భారత కమ్యూనిస్టు పార్టీకి కల్పించిన చిక్కులు

ముఖ్యంగా భారత కమ్యూనిస్టుపార్టీని సరిగ్గా అలాంటి పరిస్థితిలోకే విచ్ఛిన్నకులు నెట్టారు 1909 లో భారత-చైనా సరిహద్దు సమర్పణ ప్రారంభమైనప్పటినుంచి భారత కమ్యూనిస్టుపార్టీలోని విచ్ఛిన్నకర శక్తులు పార్టీ విధానాన్ని ఎడతెరిపిలేకుండా మూసి దసాగాయి భారతదేశంలోని అంతరంగిక పరిస్థితులపై తమ తప్పుడు అవగాహనను పార్టీపైన రుద్దజూచాయి భారత కమ్యూనిస్టు పార్టీ పంజాబుబూర్జ్వా సమితి 7వ అసాధారణ మహాసభ అమోఘమైన తీర్మానంలో చేర్కొన్నట్టు చైనా నాయకులు భారత కమ్యూనిస్టులపై నిత్యం దాడిసాగిస్తున్నారు. "దానివల్ల మా పార్టీలోని విప్లవకారులు కొంతవరకు అధికమయ్యాయి. మా పార్టీని దెబ్బతీసి, సర్వనాశనం చేయాలని చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం చూస్తున్నది"

పెకింగ్ పీపుల్స్ డైలీ రెడ్‌ఫ్లాగ్ పత్రికలు 1964 ఏప్రిల్ 4వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీని చీల్చమని, పార్టీ నాయకత్వంపై ఎదురు తిరగమని బాహాటంగానే పిలుపు ఇచ్చాయి. డిసెంబర్ మాసాంతంలో పెకింగ్ ఆచరణ విధానాన్ని తిరస్కరించిన అనుయాయులు కొందరు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటాన్ని తీవ్రతరం చేసే విషయమై ఆలోచించడానికి సమావేశమయ్యారు పేరుకే "ఎడమవైపు" "విప్లవకరమైన" పార్టీ నొక దానిని స్థాపించారు ఇప్పటికప్పుడే ఇండియాలో అనేక రాష్ట్రాలలో అతవాదం ఒంటెత్తు పోకడదారు లందరిని ఐక్యం చేసే కేంద్రాలు గ్రూపులు ఏర్పరిచి, బాహాటంగా పని చేస్తున్నాయి

1964 ఏప్రిల్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమావేశం ఈ విచ్ఛిన్నకర తర్కల స్వభావాన్ని సర్వతోముఖాన్ని అంచనా వేసింది. ఇక్కడూరోని అతివాద ఒంటెత్తుపోకడ వాదుల ముఠా పాగిస్తున్న తర్కలను ఏదో ఒక విధి పరిణామంగా కాక, కాకతాళీయ పరిణామం గాకాక చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రచండ వ్యాప్తంగా సాగిస్తున్న ఎత్తులో ఒక భాగంగా, ప్రసంగలోని కమ్యూనిస్టు పార్టీలలో సాధ్యమైనంత

అయోమయావస్థ

ఇదేమి జీవిత మహర్నిశం
వివేగాలలు - జడివానలమోతలు ;
ఇదేమి ప్రతుకులు ఇలనిండా
చీకులు చింతలు, చీదర ప్రతుకులు .
ఇదేమిలోకం ! అరుణోదయ
ఛాయా శూన్యపు చీకటి రాత్రులు !
ఇదేమి టీ జీవనరస్తా ?
ఇరుకిరుకుగ - పెనుగతుకులు

. .. ...

ఇదేమి గ్రంథం ?
కోమలగీతిక శూన్యం
బాధామయగాథల పూర్ణం
ఇదేమి కవిత ?
శృంఖలా లయ బద్ధం
భావ రహిత భాషార్థాటం
ఇదేమి తోటలు ?
వికసించవు సుమములు
చివురించవు మ్రోడులు
ఇదేమి టిదేమిటిది ! ?
నీరవ నిస్తేజపు జనవాహిని
ఏ మెరుగని పగది
ఏమరిన పగది
నిద్రించెను నిఖిలజగం ! ! !

— గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

ఎక్కువగా చీలికలు తీసుకరావాలన్న ఎత్తులో ఒక భాగంగా గుర్తించాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి స్పష్టం చేసింది విచ్ఛిన్న ద్రోణిగల ఒక గ్రూపు నాయకులను పార్టీనుంచి జాతీయ సమితి సస్పెండు చేసింది

చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకులు పనిగట్టుకొని, ప్రత్యేకంగా సింహళ కమ్యూనిస్టుపార్టీని దెబ్బతీస్తున్నారు సింహళంలో చైనా రాయబార కార్యాలయోద్యోగులు బాహాటంగానే సింహళ పార్టీ అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చుతున్నారు ఆ పార్టీ సభ్యులకు ఆ డబ్బాలు" యివ్వడానికి ప్రయత్నిస్తున్నారు వారికి ప్రచార సాహిత్యాన్ని పంచిపెడుతున్నారు చైనా ప్రతినిధులు సహాయంతో చెబ్బుగడాన్, ఇమారసరిల నాయకత్వంగల పార్టీ వ్యతిరేక ముఠా, సింహళ కమ్యూనిస్టు పార్టీ' అనే పేరుతో ఒక దానిని స్థాపించారు.

1964 జనవరిలో ఆ ముఠా కొందరిని ఒక చోట ప్రోగుచేసి దానికే '7వపార్టీ మహాసభ' అని పేరు పెట్టింది. ఈ సందర్భంలో చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఎత్రికి అయిన "పెకింగ్ పీపుల్స్‌డెయిలీ" క్షణమైనను ఆలస్యం లేకుండా వెంటనే ప్రకటించింది: 'సింహళ కమ్యూనిస్టుపార్టీ తన 7వ మహాసభను అనుసరించి అనుయాయులు కొందరు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై పోరాటాన్ని తీవ్రతరం చేసే విషయమై ఆలోచించడానికి సమావేశమయ్యారు పేరుకే "ఎడమవైపు" "విప్లవకరమైన" పార్టీ నొక దానిని స్థాపించారు ఇప్పటికప్పుడే ఇండియాలో అనేక రాష్ట్రాలలో అతవాదం ఒంటెత్తు పోకడదారు లందరిని ఐక్యం చేసే కేంద్రాలు గ్రూపులు ఏర్పరిచి, బాహాటంగా పని చేస్తున్నాయి

ఈ విధంగా పెకింగ్ పీఠాన్ని అధిపతిని చిన మతాధిపతులు సింహళ కమ్యూనిస్టుపార్టీని సింహళ ప్రజలలో బలంగా వేరూనినపార్టీని, ఆ దేశ కార్మికవర్గంలో అమితవిశ్వాసుకుబడి కలిగి వున్న కమ్యూనిస్టు పార్టీని 'నాస్తి' అని ప్రకటించారు సింహళంలోని అతివాద శక్తులన్నింటిని ఆ పార్టీ ఈ మధ్యనే ఐక్యసంఘటనలో సమైక్యపర్చింది అలాంటి పార్టీని నాస్తి" అంటూ, పార్టీ అశయానికి ద్రోహం చేసిన వారిని సింహళంలో మార్క్సిజాన్ని కాపాడిన 'చీదులు ని పెకింగ్ పీఠం మతాధిపతులు దాటుతున్నారు.

పార్టీవిచ్ఛిన్నకులు ముఠా దర్యలను సింహళ కమ్యూనిస్టుపార్టీ గట్టిగా ఎదుర్కొంటున్నది. కేంద్రకమిటీ జిల్లా పార్టీ మహాసభలను జరిపింది ఆ సభలన్నీ విచ్ఛిన్నకుల దర్యలను తీవ్రంగా గర్హించాయి. విచ్ఛిన్నకులపై సింహళ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం తీసుకున్న దర్యలను ఆ మహాసభలు బలపర్చాయి

పార్టీ వ్యతిరేక ముఠాలోని సభ్యులందరిని పార్టీనుంచి బహిష్కరించారు. ప్యాక్టరీలలోను పార్టీశాఖలలోను జరిపిన సమావేశాలు విచ్ఛిన్నకుల నిజస్వరూపాన్ని బహిర్గతం చేయడానికి తోడ్పడ్డాయి. ఈ సంవత్సరం ఎప్రిల్‌లో జరిగిన సింహళ కమ్యూనిస్టుపార్టీ 7వ మహాసభ చైనా నాయకులు బలపర్చుతున్న విచ్ఛిన్నకులపై తుదిదాకా పోరాడాలన్న పార్టీ విధానాన్ని ధ్రువీకరించింది.

ఈ మధ్యనే పెకింగ్‌లో బ్రహ్మరథం పట్టించుకొన్న జాక్సీగ్రిప్సానాయకత్వాన గల ముఠాకు వ్యతిరేకంగా బెల్జియమ్ కమ్యూనిస్టు పార్టీ పోరాటం సాగించవలసివస్తున్నది ఈ ముఠాకు బయట నుంచి పెద్ద పెద్ద మొత్తాలు మురుతున్నాయి. ఆ డబ్బుతో ఈ ముఠా పత్రిక ప్రారంభించింది. జీతాలయిచ్చి, పెద్ద ముఠా యంత్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ ముఠా పాగిస్తున్న పార్టీ వ్యతిరేక దర్యలను బహిర్గతం చేయడంలో గత సంవత్సరాంతంలో జరిగిన బెల్జియమ్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం ఎంతో ఉపయుక్త మైంది.

విచ్ఛిన్నకుల చర్యల ఖండన

ఈ ప్లీనం సమావేశం అనంతరం దేశమంతటా, పార్టీ కార్యకర్తల, సభ్యుల సభలు జరిపారు, ఈ సమావేశాలలో విచ్ఛిన్నకులను విరసిస్తూ తీర్మానించారు. కష్టజీవులలో పార్టీ వ్యతిరేక ముఠా అటలు ఎంతమాత్రం పాగవని తేలిపోయింది. ఆ ముఠా పూర్తిగా ఏకాకై పోయింది.

అయినా ఆ ముఠానే ఇన్నటికీ చైనా పత్రికలు "నిజమైన మార్క్సిజం - లెనినిస్టులు గా చిత్రిస్తున్నాయి, అదే సమయంలో ఆ పత్రికలు బెల్జియమ్ కమ్యూనిస్టుపార్టీని,దాని నాయకత్వాన్ని నాస్తి" అంటున్నాయి

ఆస్ట్రేలియన్ కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా ఇ హిక నాయకత్వానగల ఒక ముఠా విద్రోహ దర్యలు సాగిస్తున్నది. హిల్ అనే

(మిగతా 4వ పేజీలో)

వితరణ

అనుకొన్నదొకటి...!

— శ్రీ బొల్లిముంత నాగేశ్వరరావు

ఊరిదుదాటినా ఆసామి వరంధామయ్య గారు అన్నమాటలు రంగని చెవులో గింగురుమన్నాయి !

"పరవాలేదు లేవోయ్ ! ఆ దినం నీవు కబురు చేయకపోయినా నే నే స్వయంగా వచ్చేస్తాను' అన్నమాటలకు రంగడు చిరునవ్వు నవ్వుకున్నాడు

ఆ దినం కోసం ఎన్నిరోజులనుండి ఎదురు చూశాడు. ఆ రోజే రాబోతూంది ! రంగడి మనసు మనసుగాలేదు ఉరకలెత్తే సెలయేరులా ఉంది ! అవును తానేకాదు ఆ రోజుకోస ఎదురుచూసేది తనకోసమూ, ఆ రోజుకోసమూ క్షణమొక యుగంలా గడిపే సుబ్బులు రంగడి మనసులో మెసిలింది. ఒక్కసారి రంగడు కదలిపోయాడు. తన సుబ్బులు! ఈయేడు యీడుకు వచ్చినపిల్ల

గుండ్రని మోముతో దక్కగా తీర్చిదిద్దిన ముక్కు, కొండం పెద్దగాకనిపించే నేత్రాలు, నవయివ్వనానికి నాంది గా నిలుచున్న ఎదురు రొమ్ము, చామనచాయ, పీడాపి క్రిత చూచిన జ్ఞాపక ! ఈయేడాది మరీ అందంగా తయారై ఉంటుంది !

పై విధంగా తలపోసూ రంగడు ముందుకు కదులుతున్నాడు రంగని మనసు సుబ్బులుమీది నుండి యింటి వివయాలమీదికి మళ్ళింది. ఈ నాడు తనదగ్గర నాలుగువందల రూపాయలు ఉన్నాయి రెండేళ్ళనుండి జీతంచేస్తే క్రితం ఏడాది యివ్వకుండా మొత్తగా ఈ యేడాదే యిచ్చాగదా వరంధామయ్యగారు.

అసలు మిమిదే అమ్మడానాన్న రంగడికి పెళ్ళి చేస్తామన్నారు కాని రంగడ దుకు అంగీకరించలేదు చేతిలో నాలుగు వందలు అయినా లేనిదే పెళ్ళేమిటని జీవానికి కుదిరాడు. ప్రస్తుతం రెండు వందలు పెళ్ళి ఖర్చుకు తీసివేస్తే చేతిలో రెండు వందలుటాయి ! ఉరిపొ వంపూపాయల దాకా చిల్లర బాకీలు ఉన్నాయని అందులో కొన్ని కోమటి చెంచమ్మ దగ్గర అణా వడ్డీకి తెచ్చినమ్ కూడా ఉన్నాయని నాన్న అన్నాడు ఏది ఎలా ఉన్నా ఒక మాట యారై రూపాయలు బాకీల క్రింద తీసివేస్తే నికరంగా ఓ యారై అయినా ఉంటాయికదా ! వాటిని అసరాగా చేసుకొని కుటుంబాన్ని ఎలాగో గడుపవచ్చు ! ఇ కా అనేక విధాయిన ఆలోచనలతో రంగడు ఊరు చేరుకున్నాడు.

ఇ టికి చేరగానే తనకు తన మేనకోడలు సుబ్బులు చిమనవ్వుతో ఎదురై మన స్వాగతాన్నిచ్చి, అనురాగదీపికలను వెలిగిస్తు దని ఎంతో ఆశపడ్డాడు తన భావికాలంలోని బంగారపు బ్రతుకుల భవనానికి రంగులు పూర్తి దిద్దుతుందని మురిసిపోయాడు !

కాని తనకు ఎదురైంది సుబ్బులు కాదు ! గడచిపోయిన విధారవదనంతో జీవితంలో ఏదో అమూల్యవస్తువును పోగొట్టుకొన్నదానిలా కూర్చుని ఉన్నది చెల్లి రాములమ్మ !

రంగని చూడగానే రాములమ్మ చిరునవ్వు పెదాలమీదకు తెచ్చి పెట్టుకుంది!

"అమ్మా ! అన్నయ్య వస్తున్నాడే !" ముందుగా రంగని రాకను సూచియ చాశ్యాలు పలికింది. అమ్మకన్న ముందుగా బుబ్బలోనుండి పరిగెత్తుకు వచ్చింది సుబ్బులు. రంగని చూసి నిగ్గును అభినయించింది

'ఎప్పుడు వచ్చావమ్మా ? బావా, అంతా క్షేమమేనా? ముందుగా చెల్లాయిని పలకరించాడు రంగడు

అంతా బాగానే ఉన్నాడు" ముఖం ఒక దరిద్రత్రిప్పి సమాధానం యిచ్చింది రాములమ్మ! రంగ డది గమనించనేలేదు ! తన సుబ్బుల్ని తను ఊహించిన సుబ్బులతో పోల్చుకుంటున్నాడు తనివితీరా చూసుకు టున్నాడు. అమ్మ వచ్చి ఎదురుగా నిలబడింది. సుబ్బులు ఇంట్లోకి పరుగెత్తి ఒక మూలన మంచం మీద మూలగుడిగా ఎరి ఉన్న శేషయ్యతో "మామా ! బావొచ్చాడు !" అటూ తన ఆనందాన్ని అక్కడ వ్యక్తం చేసింది !

'వచ్చాడా అమ్మా !" అంటూ ఒక దరిక్తి తిరిగి తన ఆ ప్యాయతను ప్రకటించాడు శేషయ్య.

అమ్మ ఎదురుగా వచ్చి ఏ విధమైన ఆనందాన్నీ వ్యక్తం చేయలేదు ! డబ్బులు యిచ్చాడా అని మాత్రం ప్రశ్నించింది.

అమ్మ ప్రశ్నకు సమాధానంయిచ్చి "అయ్య ఎందుకమ్మా మూలుగుతున్నాడు ?" ఆతురతగా అడిగాడు.

'జ్వరం"

"ఎన్నాళ్లనుండి?"

"నాలుగు రోజులనుండి"

'అయితే మందు యిప్పించడంలేదా ?"

"వరదాదారిగారు ఏవో మాత్రలు యిచ్చి పోతున్నారు. అవే వాడుతున్నాం. అయినా తగ్గలేదు."

రంగడు స్తంభించాడు. మెల్లగా అయ్య దగ్గరకు పోయాడు.

'అయ్యా" పిలిచాడు.

"ఏంబాబూ! వచ్చావా వరంధామయ్య నాయుడుగారు కులాసేనా? శేషయ్య కుమారుని ఆదరంకొద్దీ అడిగిన ప్రశ్నలిడి!

"అ. కులాసే. నిరుటివే. ఈ యేటిని మొత్తంగా చేతిలో పెట్టాడు." అయ్య అంతరంగం తెలుసుకొని సమాధాన మిచ్చాడు రంగడు ఆమాటలువిన్న శేషయ్య ఏదో బరువును దించుకున్నవాడిలా నిట్టూర్చాడు.శేషయ్య కష్టపుకన్నీ దున్నటిని చూసి .

దాగా చలికూడా ఉందా అయ్యా!"రంగడు ఏకోభయం ఆపరిచినట్టు అడిగాడు.

"చలి .చలిగానే ఉంది బాబూ! అయినా యిదేం చేస్తుందిలే త్వరలో నయమవ్వడూ!" అన్నాడు శేషయ్య.

* * *

గడచిన రాత్రంతా శేషయ్యకు నిదురలేదు ఏదో ఏదో నిద్ర పిచ్చిగా కలవరించేవాడు. జ్వరం. చేయిపట్టేస్తే కాలిపోతు ది. తలితెరలు నాపు దపుడు విపరీతంగా రావటం మొదలు పెట్టాయి పార్వతమ్మకు భర్త స్థితి చూసి ఏమీ పాలుపోవటంలేదు. కాలు కాలిన పిల్లిలా అటూ యిటూ తిరుగుతూంది.

రంగడు ఉసయాన్నే వరదాదారిగారి ఇంటికి వదిరూపాయలు తీసుకు వెళ్ళాడు !

రాములమ్మ లో లోపల క్రుళ్ళి క్రుళ్ళి ఏడుస్తున్నది!

సుబ్బులు చిన్న పిల్లలా కన్నీరు కారుస్తూ పెద్ద దలి తెరలు వచ్చినపుడు ఏడ్చేది!

రంగడు వరదాదారిగారిని తీసుకొని ఇంటికి వచ్చాడు వరదాదారిగారు శేషయ్య నాడిని పరీక్ష చేశాడు.

"మరేం ఫరవాలేదు అతి పైత్యం (నకోపించి ఈ విధంగా మనిషిని తల్లక్రిందులు చేసింది. ఇదిగో ఈ మందుతో గళాలున గుణం కన్పించాల్సి దే ! అంటూ ఎర్రని కనికి ఏదో తేనెలో నాకించమని చెప్పాడు. ఎవరికి అబ్బుముదిరినా ఆయన పై విధమైన మాటలే వాడి తోడిన మందు యిచ్చేవాడు.

అయినా ర

అన్నపూర్ణావారి "డాక్టర్ చక్రవర్తి" లో ఏడో దృశ్యాన్ని
రవీంద్రుడు (జగ్గయ్య), డాక్టర్ చక్రవర్తి (నాగేశ్వరరావు), మాధవి (సావిత్రి)

'సంసార చక్రభ్రమణం' ఆటుపోటులకు గురై శంకించబడిన యువతీయువకుల ఆర్ద్రగాథ

డాక్టర్ చక్రవర్తి

మనసున మనసై
బ్రతుకున బ్రతుకై
తోడొకరుండిన
అదే భాగ్యము, అదేస్వర్గము
.. చెలిమియె కరువై
వలపే అరుదై
చెదరిన హృదయమె
కలతయైపోగా
నీ వ్యథ తెలిసీ
నీడగ నిలిచే
తోడొకరుండిన
అదే భాగ్యము అదేస్వర్గము.

డాక్టర్ చక్రవర్తి వ్యథిత హృదయ మాలాపించిన విషాదగీతిక ఇది.

అతడు చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకొన్నాడు. నష్టజాతకుడని తండ్రి ఆగ్రహానికి గురైనవాడు. తనను ఆదరించి, అభిమానించిన చెల్లెలిని, విదేశాలకు పంపించి ఉన్నత, విద్యాభ్యాసానికై పాయవడినచెల్లెలిని పోగొట్టుకొన్నవాడు ప్రేమించిన సహాధ్యాయినిని వివాహమాడి సుఖపడబోవాలికూడ నోచుకోనివాడు. చేసుకొన్న భార్యను చూస్తే అహంకారం, అసూయ, అపహసనం మూర్తీభవించి వట్టిది అతని మనస్సు అశాంతికి నిలయంగా మారింది. ఆ ఉగుళాల చక్రవర్తి హృదయం సదా కల్లోలంగానే వుంటున్నది. ఆ కల్లోలం నుండి జనించినదే ఆ విషాద గీతిక.

మాధవి ఉన్నత విద్యావతి ఉత్తమురాలు సంగీత, సాహిత్యాదుల్లో చక్కని ప్రవేశం కుంది తన పనులు తాను చేసుకోవడంలో న్యూనతాభావం పొందని నిరాడంబరురాలు. ఆమె భర్త రవీంద్రుడుగూడ భార్యకు తగినవాడు, స్నేహశీలి, భార్యను అన్నివిధాల ప్రోత్సహించదగిన వాగరికుడు. సంస్కార మతుడు.

ఇలాంటి ఉత్తమ దాంపత్యం, అనుమానం వల్ల కూలిపోయింది. మాధవికి నోదరిగా భావించిన డాక్టర్ చక్రవర్తిపై అపనింద పడింది.

'మానవుడు తప్పులు చేయకపోయినా కొన్ని కొన్ని పరిస్థితుల్లో చూచువారికు అటువంటి భ్రమ కలుగడం సహజం"

అలాకాకుంటే సారంగధరునికి శిక్ష పడేదా? కృష్ణమంతకపణి దొంగతనం శ్రీ కృష్ణునిపై పడేదా? లక్ష్మమ్మ హత్యచేయబడేదా? లక్ష్మణునిపై నీత నింద మోపేదా? అయా పరిస్థితు లందుకు దోహద మయ్యాయి.

ఆదేమి చిత్రమో మన దేశంలో స్త్రీ పురుషులమధ్య మామూలు పరిచయం, స్నేహంగా మాట్లాడడం వంటివాటికికూడ అపార్థాలు వచ్చే అవకాశాలు చాల ఎక్కువ. సుమతీకారుడు అంటాడుగదా, 'పరసతుల గోష్ఠి నుండిన, పురుషుడు గాంగేయుడైన భువినిందు పడున్' అని.

దీన్ని పుక్కిటి పురాణం క్రింద కొట్టివేయగలమా? మన సాంఘిక జీవితం, కట్టుబాట్లు ఈ విధంగా వున్నాయి మరి.

ఆధునిక కాలంలో ఎరిస్థితులు చాల మారిపోయినవి, మారిపోతున్నవి. మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దేశం. స్త్రీ పురుషులు కలిసి పనిచేయవలసిన కార్యక్షేత్రాలు ఎన్నో వచ్చాయి, వస్తాయి.

అందుకని కొత్త పరిస్థితులూ, మూల భావాన్ని వదలి మూఢమై కూర్చొన్న పాత కట్టుబాట్లూ ఘర్షిస్తాయి. అందువల్ల నైతిక ప్రమాణాలను హేషాలతోనే, అసూయ పళంగానే కాపాడలేము, వాటిని సంస్కారపరంగా కాపాడవలసివుంది.

అయితే సబబైన సంప్రదాయాలను కూడా కూల్రద్రోయరాదు దుర్దేశ రహితం జనాపరే. అతిచొరవతోకూడినట్టి ఆ ప్రవర్తన వక్రమై ప్రమాదిస్తుంది, చక్రవర్తి యొక్క యిట్టి ప్రవర్తన మూలంగా అతడూ, అతనిచే సోదరీప్రేమకు పాత్రమైన మాధవి కూడా చాల యిబ్బందుల పాలయ్యారు

ఈ విషయాలనుకూలంకషంగా చర్చిస్తూ కుమారి కోడూరి కౌసల్యాదేవి చక్కని వర్ణనాచాతుర్యంతో 'చక్రభ్రమణం' నవలను వ్రాసింది. అది ఉత్తమ రచనగా బహుళాకృతినొందింది తెలుగుదేశంలో బహుళ ప్రచారమూ పొందింది

ఈ నవలను ఆధారం చేసుకొని, ఉత్తమ చిత్ర నిర్మాణ సంస్థగా పేరొందిన అన్నపూర్ణా వారు 'డాక్టర్ చక్రవర్తి' పేరుతో చిత్రం తీశారు. బంగారానికి వెలిగారం తోడైనట్లు ఈ ఉత్తమ రచన, అగ్రశ్రేణి నటీనటుల సాంకేతిక నిపుణుల కృషితో ఉత్తమ చిత్రంగా తయారైంది

ఈ చిత్రాన్ని, నవయుగ ఫిలింస్‌వారు విజయవాడ అలంకార్ థియేటర్‌లో జూలై 8 న పత్రికా ప్రతినిధులకు ప్రివ్యూఇచ్చారు

కథ అందరికీ బాగా తెలిసిందే గనుక వివరాలు అక్కర లేదనుకొంటాను.

విద్యాభ్యాసానికై విదేశాలకు వెళ్ళిన డాక్టర్ చక్రవర్తి (నాగేశ్వరరావు) స్వదేశానికి చేరుకొనడంతో ప్రారంభమవుతుంది కథ. తన అకల్మషమైన హృదయాన్ని అర్థంచేసుకోవక

నిర్మాణం : అన్నపూర్ణా పిక్చర్స్
నిర్మాత : డి మధుసూదనరావు
దర్శకుడు, అనుర్తి సుబ్బారావు
కథ : కుమారి కోడూరి కౌసల్యాదేవి
సంభాషణలు: ఆచార్య ఆత్రేయ
పాటలు:
శ్రీశ్రీ, ఆత్రేయ, బాలరధి,
ఆరుద్ర, కొసరాజు
ఛాయ : నెల్లూరి
సంగీతం : రాజేశ్వరరావు
కళ : జి. వి సుబ్బారావు
నృత్యం : హీరాలాల్, కృష్ణమూర్తి
నేపథ్యగానం
ఘంటసాల, సుశీల, వసంత,మాధవ పెద్ది శ్రీనివాస్, జానకి.
విడుదల: నవయుగ

నటీనటులు: నాగేశ్వరరావు జగ్గయ్య సావిత్రి, జానకి, గుమ్మడి, కృష్ణకుమారి (గెస్టు) గీతాంజలి, మార్య కాంతం, జయంతి, పద్మనాభం, దలం, సంగమేశ్వరరావు, మురళీకృష్ణ మొదలగువారు.

పోగా అపనిందలు వేసిన వాతావరణంలో అతడు యిమడలేక పోతాడు. అందుకని తిరిగి విదేశాలకు ప్రయాణంతో కావడం మగుస్తుంది. కాని ఆతనిలో అతనిప్రయాణం నిలిపివేయబడుతుంది. మాధవీ రవీంద్రులు కృతజ్ఞతా సూచకంగా తమ సంతానానికి చక్రవర్తి' అని పేరుపెట్టుతారు.

అకల్మషమయినా అపార్థోద్యోతకమయ్యే లాగున వుండే అతి చొరవ కూడదని అపాత్ర ద్వారా అనుభవం వస్తుంది మాధవి యిలాంటి ఒడిదుడుకులు రాగలవనే దూరదృష్టిని కలిగే వుంది. డాక్టర్ తన మనోనైర్మల్యాన్ని గుర్తించలేదని ఆరాట పడ్డాడే కాని అవరణలో పడ్డే అపార్థాలను గమనించలేక పోయాడు గమనించినా అది ఆయనసోదరీ ప్రేమ ప్రవాహంలో కొట్టుకుపోయింది, అదే అనర్థకారకమయింది. ఈ చిత్రం తెలిపే హెచ్చరికకూడా ఇదే

చిత్రీకరణలో నవలనే ప్రధానంగా అనుసరించారు. కాని తెరపై కథను చూపేటందుకు అవసరమైన విధంగా కొన్ని కొన్ని స్వల్పమైన మార్పులు చేర్పులు జరిగాయి అభిరుచీ భేదంకోసం కొంత హాస్యం ప్రవేశ పెట్టబడింది. సుమారు 800 పుటలు గ్రంథాన్ని తెరపై తెక్కించేటప్పుడు సంక్షిప్తీకరణ తప్పదుగదా!

ఈ కారణంగానే కథను చక చకా నడిపిస్తున్నట్లు భావన కలిగే మాట నిజం. కాని కథను సాగితంమీది తెక్కించడమూ తెర మీదికి తెక్కించడమూ వేర్వేరుగదా?

నుదను గురించి నరైన సమాచారం డాక్టర్ (దుఃఖభరితో) తెలుపక అమెగుణాలు వర్ణించి, ఆమె స్థానంలో నిన్ను ప్రతిష్ఠించుకొన్నానని మాధవితో అన్నప్పుడు మాధవి "ఇంత మిత్రద్రోహమా' అనిపించడమొక్కటే కొంత కథనమనిపించింది. మాధవి తత్వం అలాంటిదా? డాక్టర్ తన్నుచెల్లెలులాగా చూచుకొంటుండటం మాధవికి తెలిసిన దేగదా? అలాంటివాడు అన్యథాభావించగలడా? ఒకవేళ డాక్టర్ అన్న అమాటకు అర్థం స్పష్టంకాకపోతే ఆమె స్థానంలో అంటే .' అని యిందుకు తీవ్రంగా అడిగితే సరిపోయేదికాదా?

వెళ్ళగొట్టబడిన మాధవి రైలెక్కకముందే తనపైనా, మాధవిపైనా వచ్చిన నిందలు డాక్టర్‌కు తెలుసు. అయినా స్టేషన్‌కు వెళ్ళి అస్థితిలోనూ సుసుంగళ ద్రవ్యాలు దీరయిచ్చి మాధవి నారీత్వదించిన అతని వ్యక్తిత్వం అశ్చర్యంగా తోస్తుంది అపాధారణంగానూవుంది అకల్మషుడైన అతనికే అది చెల్లింది అందుకే నేమో ఆప్రయత్నంగా ఆమె అతనికి పాదాభివందనం చేసింది, రైలు కదులుతుండగా పాలబాగాన చేతులు జోడించి నమస్కరించింది ఎవరి కారణంగా తన కాపురం కూలిపోయిందో ఆ వ్యక్తినిలా సన్మానించటానికి కారణం ఆమె సత్సంస్కారమా? అతని సహృదయమా? రెండూనేమో!

నిజానికి(కథప్రకారం) అప్పటికి డాక్టర్‌కు సుదకూ గల భార్యసంబంధం ఇంకా మాధవికి తెలియదు. ఆ సంబంధమైన శంక ఆమె మనసులో వుండనే వుందికూడాసూ.

ఈ భాగాన్ని వదలకుండా హృదయానికి హత్తుకుపోయే విధంగా బాగా ప్లాన్ చేసి వుండాల్సింది, ప్రేక్షకహృదయాలు ఇప్పటికంటే మరింత హెచ్చుగా ద్రవించి ప్రవహించేవి.

అయినప్పటికీ ఈ రెండింటివల్ల అట్టే యిబ్బందేమీ కలుగ లేదు

రచయిత చేసిన ప్రధానమైనదీ, ప్రశంసనీయమైనదీ అయిన మార్పు ఒకటుంది. అది రవీంద్ర పాత్ర సంస్కరణ అసలు కథలో రవీంద్రుడు వ్యభిచారిగా మారాడు. ముండ వెనుకలు విదారిందకుండా అపవాదును నమ్మిన రవీంద్రుని దర్య సరికానిదే అయినా, ఇంట్లో పనిమనిషిని వుంచుకొనేటంత పిచుదేమీ కాదు

సుధకూ, శ్రీదేవికీ సంబంధించిన బాగాలను కూడా చిత్రీకరణలో కథ విండుతనం పొందింది.

ఇక ముఖ్య పాత్రలను నాగేశ్వరరావు, సావిత్రి జగ్గయ్య, జానకి అద్భుతంగా నటించారు, ముఖ్యంగా నాయకులుగా నాగేశ్వరరావు, జగ్గయ్య పరిసమానంగా నటించారు, సితారు బాయిస్తూ "మనసున మనసై" పాటను పాడే దృశ్యంలో నాగేశ్వరరావు నటన పరాకాష్ఠనొందగా, మాధవిని పంపించే టప్పుడు జగ్గయ్య నటన పరాకాష్ఠ నొందింది. సావిత్రి నటనలో అభిమానం, అణకువ నిండుకొనగా జానకి ఆడంబరాన్ని అహంకారాన్ని బాగా ప్రదర్శించింది పద్మగా జయంతి హాయి గొల్పింది. నటనలో, ఉచ్చారణతీరులో బాగా అభివృద్ధినీసాధించింది. ఉత్తమ నహాయనటిగా పైకివచ్చే లక్షణాలను కనబరచింది, అలాగే గీతాంజలి బాగా అభివృద్ధి చూపింది.

డాక్టర్ శ్రీదేవిగా కృష్ణకుమారిపాత్ర చిన్నదైనా బాహ్యాంతర సౌందర్యాలు రెండూ గల ఆపాత్రకు రెండువైపులా నిండుతనంగానటించినది

వున్న తొమ్మిదిపాటల్లోనూ ముఖ్యమైన అయిదు పాటలకు రాజేశ్వరరావు చక్కని బాణీలుకట్టారు హాస్యంపాట "ఒంటిగసమయం చిక్కిందీ లో జానకికంఠంలో కొన్ని దరణాలను ఎంతో సుతారంగా పలికించారు.

బాగా ఎచారంలోవచ్చిన నవలను సంక్షిప్త పరచడం, సంభాషణలను కుదించి, కథాగమనం వెలిపడనీకుండా చూడటం, కొత్త కథను వ్రాయడంకన్నా, క్రొత్త సంభాషణలు వ్రాయడంకన్నా కూడా — చాల క్లిష్టమూ కష్టమూ అయినవి. ఆ దృష్ట్యా రచయిత ఆత్రేయ, దర్శకుడు అనుర్తి అభినందనీయులు.

గుంటూరు లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్‌లో జూలై 8 న "అమరశిల్పి జక్కన్న" చిత్ర శత దినోత్సవం జరిగింది. ఆ సందర్భంగా వరకు హాజరైన నటీ నటులు దూళిపాళ, కూరనాథ్, సూర్యకాంతం, గిరిజ, రేలంగి, నాగేశ్వరరావు వేదికపై ఆసీనులైయున్న దృశ్యం.

సినిమా

చిత్ర నిర్మాణ సంఖ్యలో తగ్గుదల

పన్నుల భారం కల్పించిన తీవ్ర సంక్షోభం

భారత ఫిలిం ఫెడరేషన్ తన నివేదికలో ప్రస్తుత ఫిలిం పరిశ్రమ నే దెదుర్కొంటున్న సాధకబాధకాలను వివరించింది విస్తృతమైన తీవ్ర పరిశీలనపై చిత్ర నిర్మాణంలో తగ్గుదల కన్పిస్తోందని తన నివేదికలో తెలియజేసింది కేంద్ర, రాష్ట్ర, మునిసిపాలిటీ స్థాయిల్లో అధికమవుతున్న పన్నుల భారం వలననూ, ఫిలిం నిర్మాణంలో అధికవ్యయంవల్లనూ, మరియూ ఇతర అనేక ప్రత్యక్ష పరోక్ష ఇబ్బందులవల్లనూ నేటి సినీ పరిశ్రమ ఒకతీవ్ర సంక్షోభంలో మునిగి చేలుతోందని అందు స్పష్టంగా తెలియజేసింది.

చలనచిత్ర నిర్మాణ పట్టిక తెలుపుతున్న లెక్కల ప్రకారం 1963 వ సంవత్సరంలో 238 కథాచిత్రాలు తయారైనాయి. ఈ లెక్కల ప్రకారం 1960 సంవత్సరంలో నిర్మాణమైన 320 చిత్రాల్తో పోల్చిచూస్తే 21 చిత్రాల తగ్గుదల కనిపిస్తోంది చిత్రనిర్మాణంలో మద్రాసు మొదటిదిగా నిలుస్తోంది మద్రాసులో 142 చిత్రాలు తయారైనాయి అందులో 80 చిత్రాలు డబ్ చేసినవి బాంబే 118 చిత్రాలు తయారుచేసి రెండవదిగాను, కలకత్తా 44 చిత్రాలు తయారు చేసిమూడవదిగానుఉన్నాయి చిత్రనిర్మాణానికి సంబంధించినంత వరకూ బొంబాయి సినీ రంగంలో బాగా తగ్గుగల కనిపిస్తోంది. 1960లో బొంబాయిలో తయారుచేసిన చిత్రాలు 133 తో పోల్చిచూస్తే నేటి బొంబాయి చిత్రాల సంఖ్య (118 చిత్రాలు) బహుతక్కువ.

1963 లో తయారైన హిందీ ఉర్దూ చిత్రాలు 88, తమిళం 55, తెలుగు 48' బెంగాలీ 33 కన్నడం 22, మరాఠీ 15' మళయాళం 13, గుజరాతీ 6 పంజాబీ 4 రాజస్థానీ 3 అస్సామీ 3, ఒడియా 2, భోజపురీ 2 ఇంగ్లీషు 1, కొంకణి 1, మొత్తం చిత్రాలు 299

చిత్రసంఖ్య తగ్గుదల

హిందీ, ఉర్దూ చిత్రాలు 1960 లో 120 తయారైనాయి కాని 1963 లో 88 చిత్రాలు మాత్రమే తయారైనాయి. ఈ 88 చిత్రాల్లోనూ 6 చిత్రాలు మద్రాసులోను, 1 చిత్రం కలకత్తాలోను సర్టిఫికెట్లు తెచ్చుకున్నాయి

తెలుగు చిత్రాలసంఖ్యలోనూ అదే తగ్గుదల కనిపిస్తుంది. 1960 లో 54 చిత్రాలుతయారై, 1963 లో 46 కు దిగజారింది.

హిందీ - తెలుగు చిత్రాలు ఈ విధంగా తగ్గుముఖం పట్టగా గత మూడు సంవత్సరాల లెక్కల ప్రకారం ఇతర భాషా చిత్రాల్లో అభివృద్ధి కనిపిస్తోంది, గత మూడు సంవత్సరాల కాలంలోనూ కన్నడచిత్రాలు 12 నుండి 22 కు, మలయాళచిత్రాలు 6 నుండి 13 కు, గుజరాతీ చిత్రాలు 2 నుండి 6 కు పెరిగాయి.

భారతదేశపు స్థాయిలో చిత్రనిర్మాణం సంఖ్య తగ్గినప్పటికీవిరళాలవెందవలసినఅవసరం పెద్దగా లేదు. జనసంఖ్య పెరుగుతున్న దృష్ట్యాను, ఆర్థిక పరిస్థితి, కార్మికుల పరిస్థితి బాగుపడుతున్న దృష్ట్యాను గ్రామసీమలనుంచి రైతులు, వ్యవసాయదారులు పట్టణాలకు వలస వెళ్ళడం ద్వారాను, ఇతర అనేక కారణాల వల్లనూ, ఫిలిం పరిశ్రమ త్వరిత గతిని పెంపొందగలదు, అభివృద్ధి చెందగలదు.

ఇన్ని సౌకర్యాలు ఫిలిం పరిశ్రమకు స్వభావసిద్ధంగా కలుగుతున్నప్పటికీ రోజు రోజూ పెరుగుతున్న పన్నుల భారం ఫిలిం పరిశ్రమను మరింత కృంగ దీస్తోంది

ఎక్సైజ్ డ్యూటీ దిగుమతి పన్ను, వినోదపు పన్ను, ప్రదర్శన పన్ను, మరియూ వినోదపు, ప్రదర్శన, దిగుమతి, ఎక్సైజు డ్యూటీల మీద సర్‌ఛార్జీ, అదాయపు పన్ను, అమ్మకపు పన్ను, అడ్వర్‌టైజ్ మెంట్ మీద పన్ను, అక్ట్రాయ్ పన్ను, ఇతర రకమైన భారమైన పన్నులు, లైసెన్సు ఫీజులు అన్నీ కలిసి సినీ పరిశ్రమను సంపూర్తిగా కోలుకోలేని స్థితిలోకి నెట్టివేస్తున్నాయి.

గత మూడు లేక నాలుగు సంవత్సరాలలోను వినోదపుపన్ను నూటికి 75 వంతులు పెరిగింది. అంటే వినోదపు పన్ను పేరున ప్రతి సంవత్సరం వసూలు చేస్తున్న 11 కోట్ల రూపాయలను 20 కోట్లకు పెంచారన్నమాట.

చిత్రాల సంఖ్య తగ్గుదలకు మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి రోజురోజూ మరింతగా పెరుగుతున్న పన్నులేకాక చిత్ర నిర్మాణభారం పెరగడం, ఆర్థిక దుస్థితి, సినీ తారల రేట్లు పెరగడం అప్పు తెచ్చిన డబ్బు, ఆర్టిస్టులకు, సంగీతదర్శకులకు ఎక్కువమొత్తాలు ఇవ్వవలసి రావడంకూడా మరికొన్నికారణాలు

'దొరికితే దొంగలు'

దందమామ ఫిలిమ్స్ దొరికితే దొంగలు చిత్రం ఔట్‌డోర్ షూటింగు ఈ మధ్యనే జరిగింది. ఛాయాగ్రాహకుడు రవికాంత్ హెలికాప్టర్ మీద నుంచి విహంగ వీక్షణం తాలూకు కొన్ని దృశ్యాలుతీశారు కథ,తెయు, ఆర్ ఆచార్య, మాటలు పినిశెట్టి, పాటలు ఆరుద్ర, సినారె, దాశరథి, సంగీతం సాలూరు రాజేశ్వరరావు.

ఈచిత్రంలో రామారావు, జమున, గుమ్మడి కాంతారావు, శారద, రాజశ్రీ జయంతి, సూర్యకాంతం, రమణారెడ్డి అల్లు రామలింగయ్య ధూళిపాళ, సత్యనారాయణలు నటిస్తున్నారు.

• • •

• మీనాక్షుమారి ప్రదీప్ కుమార్ నాయికా నాయకులుగా నటిస్తున్న 'ఎహూ బేగమ్' చిత్రం కోసం నవమ్‌కథా వారు నదిరోజులపాటు షూటింగు జరిపించారు.

పాటలు సాహిర్ లుధియానవీ, సంగీతం: రోషన్, దర్శకత్వం: యం, సాదిక్.

ఫిలిం పరిశ్రమ ఇబ్బందులపై ఎఫ్. ఎఫ్. ఐ. చర్చ

భారత ఫిలిం ఫెడరేషన్ కొత్త అధ్యక్షుడు శ్రీ అతిక్‌బోస్ కార్యవర్గ సమావేశ లో నే చలన చిత్ర పరిశ్రమ నెదుర్కొంటున్న యిబ్బందులను ప్రస్తావించి ఇలా అన్నారు "చలనచిత్ర పరిశ్రమ అనేక సమస్యల మధ్య ఇరుక్కుపోవడంవలన ముందు సాగలేకపోతోంది. ముఖ్యంగా ఈ పరిశ్రమ ఆర్థికపత్తిడి వల్లనూ, ఉత్పత్తిభారం పెరగడ వల్లనూ, కలర్ చిత్ర నిర్మాణానికి అధిక వ్యయం చేయవలసి రావడంవల్లనూ అభివృద్ధి కాలేకపోతోంది.

"దేశంలో చలనచిత్ర పరిశ్రమ అత్యధిక పన్నును ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటికీ కూడా మనం ప్రభుత్వంతో ఒక పరిష్కారానికి రాలేకపోతున్నాం"

తర్వాత శ్రీ బోస్, భారత చలనచిత్ర పరిశ్రమకూ, ప్రభుత్వానికీ మధ్య సంబంధాలు పెరగగలవని. కేంద్ర మంత్రివర్గం ముఖ్యంగా సమాచార, ప్రసారశాఖామాత్యులు శ్రీమతి ఇందిరాగాంధివద్దనుంచి పరియైన సహకారంఅందగలదనీ ఆశాభావంవెలిబుచ్చారు.

కలర్ ప్రాసెసింగ్

దేశమంతటనూ కలర్ చిత్రాల నిర్మాణానికి తగు వసతులు కల్పించాలనే విషయాన్ని గూర్చి చర్చ జరిగింది.

ఒక బొంబాయి కంపెనీ మరియొక అమెరికన్ కంపెనీ కలసి తయారుచేసిన ఒక పథకాన్ని ఈసభ ఆమోదించినట్లు తెలియవస్తోంది ఆ పథకం భారతదేశంలో కలర్‌చిత్ర నిర్మాణానికి తగు సాధనాల తయారీ గురించి మరొక బొంబాయి కంపెనీ విదేశాలనుంచి కలర్ ప్రాసెసింగ్ యూనిట్ దిగుమతి విషయమై పభుత్వానికి తన పేరును సూచించవలసిందిగా కోరింది.

* * *

ఆర్. కె. ఎస్. వారి "వనసుందరి"లో ఆనంద్ రాజశ్రీ.

అగ్గిపిడుగు

నిర్మాత, దర్శకుడు విశాలాచార్య, వాహినీ స్టూడియోలో 'అగ్గిపిడుగు' చిత్రం కోసం షూటింగు జరిపిస్తున్నారు. ఈ చిత్రం దాదాపు పూర్తయినట్లే అగస్టు నెలలో విడుదలయేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కథ, మాటలు జి కృష్ణమూర్తి వ్రాశారు పాటలను సినారె, జి. కృష్ణమూర్తిలు వ్రాశారు. సంగీతం రాజన్ నాగేంద్ర.

నటీనటులు జానితాలో : రామారావు, రాజనాల, ముక్కామల, వి. నాగయ్య, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, రాజశ్రీ, జయంతి మున్నగువారున్నారు.

గ్రామదేవతలు

సుగంధి పిక్చర్సు 'గ్రామదేవతలు' చిత్రం తొమ్మిది రీళ్ళకుపైగా తయారయింది. సత్యార్థ రక్షణ్ రచయిత వికొలై గోగోల్ వ్రాసిన 'ఇన స్పెక్టర్ జనరల్' నాటకాన్నుమనసరించి శ్రీ పాలగుమ్మి పద్మరాజు స్క్రీన్‌ప్లే వ్రాశారు, ఆరుద్ర, కొసరాజు, వాపసలు పాటలు వ్రాస్తున్నారు. పెండ్యాల నాగేశ్వరరావు సంగీత దర్శకుడు.

జగ్గయ్య, చలం, రాజసులోచన, ఉషాకుమారి రేలంగి, అల్లు రామలింగయ్య, చదలవాడ, రాజబాబు, వంగర, లంకా సత్యం, గిరిజ మున్నగువారు నటిస్తున్నారు.

శ్రీ నిలయం పిక్చర్స్‌లో నాయకిగా శారద

శ్రీ నిలయం పిక్చర్సువారి చిత్రంలో (పేరు పెట్టలేదు) శారద మొట్టమొదటిసారిగా కథానాయకిగా నటిస్తోంది ఈ చిత్రంలో ఇంకా కాంతారావు, వాసంతి, చలం, అల్లు రామలింగయ్య, పేకేటి, బాలకృష్ణ నాగయ్య సూర్యకళ, నిర్మల, మీనాక్షుమారి మరియు దమను క్రొత్తముఖాలుకూడా కలిపిస్తాయి.

చిత్ర నిర్మాతయే కథను వ్రాశారు సీటూరి మాటలు వ్రాశారు, సంగీత పర్యవేక్షణ, నిత్యానందం, దర్శకత్వం: విజయ్‌రెడ్డి.

తేనెమనసులు

బాబూమూవీస్‌వారు జూన్ 10 వ తేదీన షూటింగ్ మొదలుపెట్టి నాలుగున్నర రోజుల పాటు విరామంగా జరిపించారు. నటీనటులు 'విశాలాంధ్ర' పాఠకులకు ముందుగానే తెలియజేశాం.

విలన్ లేని క్రొత్త కథను ముళ్ళపూడి వెంకటరమణ వ్రాశారు

మాటలు ఆచార్య ఆత్రేయ, సంగీతం, కె, వి మహదేవన్, దర్శకత్వం అనుర్తి.

బిహార్ ఫిలిమ్సువారి "మేరాకసూర్ క్యాహై"లో నిర్మలగా నందా

మేరాకసూర్ క్యాహై

సంసారజీవితంలో కలిగే అనుమానాలవల్ల యి టీనుండి వెళ్ళగొట్టబడిన మరొక ఇల్లాలి గాథ బిహార్ ఫిలిమ్సువారి "మేరాకసూర్ క్యాహై" (నాతప్పేముంది?") ఇందులోకూడ భార్యకీలాన్ని శంకించిన భర్త-భార్యకు నిర్దాక్షిణ్యంగా వదిలివేస్తాడు.

విజయ్ (ధర్మేంద్ర) బారిస్టర్ పట్టా పుచ్చుకొన్న విద్యావంతుడు అతనిని వివాహం చేసుకోవాలని శశి (శశికళ) అనే ధనిక యువతి కలలు కంటూంది. కాని విజయ్ నిర్మల (నందా)ను చూచిన ప్రతి నుండీ ఆమె సౌందర్యానికంటే అంత స్వౌందర్యాన్ని మెచ్చు

నిర్మాణం : బిహార్ ఫిలిమ్సు
నిర్మాత : హరిగోవింద్
మాటలు, పాటలు, రాజేంద్రకిషన్
సంగీతం : చిత్రగుప్త
ఛాయ : ఎస్. మారుతీరావు
కళ : ఎస్ ఎస్ పాటేల్
విడుదల : ఫిలిమ్సు అండ్ ఫిలిమ్సు
నటీనటులు: నందా, దర్మేంద్ర, శశికళ, బాబ్లూ, ఓంప్రకాశ్, రాజ్ మెహ్రా, సరితాదేవి, రణధీర్, శేషరి మొదలగువారు.

కొని ఆమెనే వివాహం చేసుకొంటాడు

దానితో శశి ఈ సంసారంపైన పగపట్టుకుంది. నిర్మలను వివాహం చేసుకోవాలని అనుకొంటూ వుండే యిప్పుడు విధంపై అసంతృప్తి చెందిన గ్రామీణుడు రసీలా (ఓంప్రకాశ్) ఆమెకు దొరికాడు. ఇతనిద్వారా నిర్మలను సాధించాలని చూస్తున్న శశికి అంతలోనే సర్పకి దేవికి (నందా) తటస్థ పడుతుంది. ఆమె అప్పంగా నిర్మలలాగానే వుంది. శశి తన ప్లాన్ కొనసాగించటానికి కావలసిన హంగులు దొరికినందున వెంటనే దేవికి, రసీల్‌తో సరసమాడుతున్నట్లు నటింపజేసి ఆ దృశ్యాన్ని, విజయ్‌కు చూపెట్టింది.

విజయ్ మనస్సు పాడయింది. గర్భిణిగా వున్న నిర్మల వెళ్ళగొట్టబడింది.

తమపై బడిన అపవాదును భరించలేక ఆత్మహత్య చేసుకొన్న తల్లితండ్రుల శవాలను మాత్రమే పుట్టింటికి వచ్చిన నిర్మల చూచింది, తాలి తలచి ఆశ్రయ మిచ్చిన చోట ప్రసవిస్తుంది తనవంటి దానిని పెళ్ళాడినందుకు యిద్దరికీ వెళ్ళగొట్టిన మామ యింటికి వెళ్లి శశే అయిన పిల్లవాణ్ణి లాక్కున్నాడు.

రసీల్‌కు ఇదంతాచూచి పశ్చాత్తాపం కలిగింది తనపైనా, నిర్మలపైన అల్లబడిన కథ అబద్ధమని చెప్పినా విజయ్ నమ్మలేదు. దేవికను చూపించి, శశి అడించిన నాటకాన్ని బట్టబయలు చేశాడు కాని అప్పటికే నిర్మల ఆత్మహత్యకై వదిలోదూకిన దృశ్యాన్ని చూచిహర్షించి యుండిన విజయ్ ఇప్పుడు ఎంత విలపిస్తేమాత్రం లాభమేమి?

నిర్మల చావలేదు మూర్ఛపోయిన స్థితిలో బండిలో యింటికి తేబడింది కృతజ్ఞత భావంతో విజయ్ నిర్మలను స్వీకరిస్తాడు

అటు గ్రామీణ యువతిగా గృహిణిగా, ఇటు వర్తకిగా నందా రెండు పాత్రలను ధరించింది.

చిత్రగుప్త సంగీత దర్శకత్వంలో పాటలు హాయిగా వినిపిస్తాయి.

సవరత్న పిక్చర్స్

గరనెలలో పి. సుశీల, యస్. జానకి వేరు వేరుగా పాడిన రెండు పాటలను సారథీ స్టూడియోలో రికార్డుచేశారు ఈ చిత్రాని కింకా పేరు పెట్టలేదు, చిత్రనిర్మాత కథానాయకి పాత్రకు జమునను ఎన్నుకొన్నారు, కథానాయకుని పాత్రకు నటుని ఇంకా ఎన్నుకొనలేదు, మాటలు వేణుగోపాల్ వ్రాశారు

సంగీత దర్శకులుగా ఒక క్రొత్త సంగీత త్రయాన్ని ఎన్నిక చేశారు. వాటు విజయ్, ఆనంద్ రాజ్ మొదటి ఇద్దరు హైదరాబాద్ నివాసులు, వాడు మొట్ట మొదటగా ఈ చిత్రానికే సంగీత బాధ్యత నిర్వహిస్తున్నారు.

జకార్తాలో జరిగిన ఆసియా, ఆఫ్రికా చలనచిత్రోత్సవానికి తెలుగుచిత్రం "నర్తనశాల" పంపబడింది ఆ సందర్భంలో శ్రీమతి సావిత్రి, శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీ ఎస్. వి రంగారావు మొదలగువారు, ఇండోనేషియా అధ్యక్షులు డాక్టర్ సోకర్నోను కలుసుకొన్నారు.

గ్రంథసమీక్ష

శ్రీ మహాభాగవతము

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
తిలక్‌రోడ్, హైద్రాబాద్.
ఒకటి నుండి పుటలు, ఒక్కొక్క సంపుటము
వెల: 5.00

పోతన రచితమైన మహాభాగవత శుద్ధాంధ్రాన్ని రెండేండ్లకు పైగా ఇరువదియైదుమంది స్వాంసుల కృషితో, తయారు చేయించి దేశ సాహిత్య అకాడమీవారు ప్రచురించారు. ఇందుకుగాను వీరు 257 వ్రాత ప్రతులను సంపాదించారు అందులో 28 ప్రతులను ఎన్నికచేశారు. ఆ ప్రతులను 16 గురు ఎడిటర్లకులు ప్రతి పంక్తినీ దరివి భిన్న భిన్న పాఠములను సేకరించారు.

వివిధ పాఠాంతరములను పరిశీలించిన మీదట ఉత్తమమైని, పోతన కృతమని, నిర్ణయించిన పాఠాన్ని ఎడిటర్లకులు స్వీకరించారు. పాఠాంతరములను, ఇతర వివరములనుఆయా పుటల క్రింద ఉంచారు.

ఈ గ్రంథానికి 184 పేజీల సుదీర్ఘ పీఠికను పండిత వర్గంవారు సంతరించారు.

తెలుగు దేశంలో ఏ ఇంట పారాణిక గ్రంథానికి లేనంత సదరం మహాభాగవతానికున్నది. భక్తిపరమైన గ్రంథమనే గాక, పోతన కవితా వేశం బహుముఖముగా వ్యక్తమై, తన హృదిని ఆకట్టినందుననే ఈ వ్యాప్తి పీర్చిద్దది

ఇట్టి ఉత్తమ గ్రంథానికి శుద్ధ ప్రతిని తయారు చేయించేందుకు, సాహిత్య అకాడమీవారు కృషిచేయటం ఎంతో సముచితం.

184 పేజీల సుదీర్ఘ పీఠికలో సంపాదక వర్గం ఎన్నో అంశాలను ప్రస్తావించింది

క్షుత్తీకరణ, విస్తరీకరణ మొదలైన అంశాలతోసహా, సంస్కృత భాగవతాన్ని, పోతన, అనువదించిన తీరు